# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 216 పేజీలు - 6 శుక్రవారం 28 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఫిరాయింపులకు ఆధ్యుడు కెసిఆరే



## ● గతంలో 61 మందిని లాక్కున్న ఘనుడు: రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/ఢిల్లీ ప్రతినిధి,జూన్27:** పలు శాఖలకు మంత్రులు లేరని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారని, అయితే రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. విద్యాశాఖ తన వద్దే ఉందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడి మంత్రులు మెరుగ్గా ఉన్నారో లేదో చూడాలని హితవు పలికారు. ఢిల్లీలో నేడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ , తెలంగాణలో ఏ శాఖలు ఖాళీగా లేవన్నారు. అన్ని శాఖలకు సమర్ధవంతమైన మంత్రులు ఉన్నారన్నారు.

**ప్రభుత్వాన్ని పడగొట్టడమే కెసిఆర్ భావదారిద్ర్యం..**

ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం అని సీరియస్ అయ్యారు. కేసీఆర్‌కు ఇప్పటికీ కనువిప్పు కల గలేదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వా నించామన్నారు. రాష్ట్రావతరణ దినోత్సవంలో

వివరాలు 2లో



## రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27:** తెలంగాణలో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.. ఉదయం నుంచి హైదరాబాద్ తో సహా పలు జిల్లాలలో మేఘావృతమై ఉంది.. ఇక సాయంత్రం నుంచి హైదరాబాద్ లో సన్నగా చినుకులతో ప్రారంభమై ఒక మోసరు వర్షం కురుస్తున్నది.. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్, మాదాపూర్, మియాపూర్, కూకటపల్లి, నాంపల్లి, దిల్ షుక్ నగర్, చిక్కడపల్లి,,ఎల్ బి నగర్, కొండాపూర్, లింగపల్లితో సహా నగరంలోని పలు ప్రాంతాలు ఈ వర్షానికి జలమయం అయ్యాయి. కొద్దిపాటి వర్షానికి పలు ప్రాంతాలలో ట్రాఫిక్ నెమ్మదిగా కొనసాగుతున్నది.ఇక వచ్చే రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

వివరాలు 2లో

## నినాదం తెచ్చిన తిప్పలు, ఓవైసీని అనర్హుడిగా ప్రకటించే అవకాశం




# రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వదు ఇవ్వదు అని ప్రచారం చేశారు, మేము ఒకేసారి 7,500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం.. ఇప్పుడు రైతు రుణమాఫీ చేయరు.. చేయరు ..అని ప్రచారం చేస్తున్నారు.. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని చేసి చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు, రహదారులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ని రకాల ఆటంకాలు ఉన్నా.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు.ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుప యోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంప దను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో

వివరాలు 2లో

● ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం.. రైతు రుణమాఫీని ఎవరూ ఆపలేరు ● ప్రజాభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా అమలు చేస్తాం ● గత పాలకులు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి 42వేల కోట్లు అప్పు తెచ్చి మిషన్ భగీరథ చేపట్టారు.. ● రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారు.. అయినా ఇంటింటికి తాగునీటిని ఇవ్వలేకపోయారు ● ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేరుస్తాం ● రాష్ట్ర ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటాం ● గత పదేళ్లు పాలించిన వారు రాష్ట్ర సంపదను దోపిడీ చేసి, ఎవరికి పడితే వారికి పంచారు ● రూ.7లక్షల కోట్ల అప్పు చేసి.. పారిపోయారు ● రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తున్నాం ● త్వరలో శుభవార్త వింటారు ● ప్రణాళికా బద్ధంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం ● త్వరలో సీతారామ ప్రాజెక్టు నుంచి నీళ్లు పారిస్తం ● పైసా పైసా పోగుచేసి సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకే పంచుతాం ● కొత్తగూడెం పాల్వంచ రెండు పట్టణాలు కలిపి కార్పొరేషన్ ఏర్పాటుస్థానికంగా ఐటీ హబ్ ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలిస్తాం ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

# లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం..




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27:** లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి ప్రాంత నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని కేటీఆర్ తెలిపారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కై బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. భసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నవ్వుకుంటూ సింగరేణి గనులను అమ్మకానికి పెట్టినట్లు ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం బీఆర్ఎస్ పార్టీ విధానం..**

కేసీఆర్ ప్రభుత్వ రంగ సంస్థలతో ఉద్యమ కాలం నాటి నుంచే పనిచేస్తున్నారు. సకల జనుల సమ్మె సమయంలో సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తిం చింది. సమ్మె కాలంలో ఐదు దక్షిణాది రాష్ట్రాలు అతలా కుతలమైనయ్. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ తెలంగాణ ఉద్యమ కాలంలో అద్భుతంగా పనిచేశాయి. హైదరా బాద్ నగర పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థ లు గొప్పగా పని చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం అనేది మన పార్టీ విధానం. ఉద్యమ కాలం నుంచి ఆ తర్వాత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఇదే మా విధానం. అందుకే ప్రైవేటు కంపెనీలు ఎంత ఒత్తి డి తెచ్చిన పక్కకు పెట్టి రైతు బీమాను ఎల్ఐసీ ఇచ్చాం. విద్యుత్ ప్రాజెక్టులను కట్టే బాధ్యతలను బీహెచ్ ఈఎల్‌కి అప్పగించాం అని కేటీఆర్ గుర్తు చేశారు.

**తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా అడ్డుకున్నాం..**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్ల పాటు సింగరేణి సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం పనిచేశామో ప్రతి సింగరేణి కార్మికునికి అవగాహన ఉంది. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన ప్పటికీ.. తట్టెడు తెలంగాణ బొగ్గును

వివరాలు 2లో

# మోడీ, రాహుల్ షేక్ హ్యాండ్



**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్27:** లోక్సభ స్పీకర్ గా భాజపా ఎంపీ ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన లోక్సభ స్పీకర్ ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థి కె. సురేశ్ పై ఆయన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఓం బిర్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్ గా ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.వరుసగా రెండోసారి స్పీకర్ గా ఎన్నికైన మీకు లోక్సభ సభ్యులందరి తరుపున శుభాభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా పనిచేసిన వారంతా ఎలాంటి పోటీని ఎదుర్కోలేదు. మీరు ఎన్నికలో గెలిచి

వివరాలు 2లో

## రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి.ఇక శుక్రవారం నుంచి శనివారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఉపరితల గాలులువీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం..

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నాం అని కేటీఆర్ గుర్తు చేశారు.

### సింగరేణిని బలోపేతం చేసిందే బీఆర్ఎస్.. తప్పకుండా కాపాడుకుంటాం..

కానీ ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు వారాలు కాకముందే బీజేపీ ఎంపీలు ఆ పార్టీ నాయకత్వం కలిసి తెలంగాణ బొగ్గు గనులను వేలంకు పెట్టాయి. తెలంగాణ గొంతుక పార్లమెంట్‌లో లేదన్న భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నాయి. కానీ సింగరేణి కోసం ఆది నుంచి పోరాటం చేసి సింగరేణిని బలో పేతం చేసిందే బీఆర్ఎస్. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్న విషయం మర్చిపోతున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మోడీ, రాహుల్ షేక్ హ్యాండ్

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవి ఎంత కఠినమైందో మీకు బాగా తెలుసు. చాలా మంది లోక్సభ సభ్యులకు మీతో పరిచయం ఉంది. సభను సరైన దిశలో నడపడంలో స్పీకర్ ది కీలక పాత్ర. లోక్సభ చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహించారు. గత ఐదేళ్లలో స్పీకర్ గా మీ పదవీకాలంలో సభ 97శాతం పనిచేసింది. పాతికేళ్లలోనే ఇది అత్యధికం కావడం విశేషం. కొవిడ్ సమయంలోనూ సభ సజావుగా సాగేలా చూశారు. సభా మర్యాదను కాపాడేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. అనేక కీలక బిల్లును ఆమోదించారు. వచ్చే ఐదేళ్లు సభ్యులందరికీ మార్గదర్శనం చేస్తారని విశ్వాసం ఉంది. కొత్త ఎంపీలకు మీరు స్ఫూర్తిగా నిలుస్తారు. మీ మధురమైన చిరునవ్వుతో సభ ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది అని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతరం లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఇండియా కూటమి తరపున ఓం బిర్లాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ఈ సభ భారతదేశ జనవాణిని వినిపించాలి. ప్రభుత్వానికి రాజకీయంగా బలం ఉండొచ్చు. కానీ విపక్షాలు ప్రజావాణికి ప్రాతినిధ్యం వహిస్తాయి. సభ సజావుగా నడపడంలో ప్రతిపక్షం మీకు పూర్తి సహకారం అందిస్తుంది. ప్రజావాణిని బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశమిస్తారని ఆశిస్తున్నా. విపక్షం గొంతు నొక్కడం ద్వారా సభను నడపటం అప్రజాస్వామికం అవుతుంది. మాకు మాట్లాడే అవకాశం ఇస్తారని విశ్వాసంగా ఉన్నాం అని రాహుల్ అన్నారు. పలువురు విపక్ష నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరి చారు. స్పీకర్‌గా ఓం బిర్లా సభలో పక్షపాతం లేకుండా వ్యవహ రించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు సభాపతిగా ఓం బిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించిన తర్వాత. ప్రధాని, ప్రతిపక్ష నేత రాహుల్ ఆయన వద్దకు వచ్చి అభినందన లు తెలిపారు. ఆయనను స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా మోదీ, రాహుల్ షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు.

## నినాదం తెచ్చిన తిప్పలు, ఓవైసీని అనర్హుడిగా ప్రకటించే అవకాశం



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27: ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ జై పాలస్తీనా నినాదాలు చేయడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. ఈ వివాదంపై బీజేపీ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఎంపీగా ఓవైసీ పై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదులు అందాయి. బీజేపీ ఐటీ సెల్ ఇన్ ఛార్జ్ అమిత్ మాలవ్యా రాజ్యాంగంలోని ఆర్టికల్ 102 ప్రకారం అసదుద్దీన్ పై అనర్హత వేటు వేయాలని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజును కోరారు. వేరే దేశానికి విధేయత చూపినందున ఓవైసీని అనర్హుడిగా ప్రకటించవచ్చని తెలిపారు. ఇక వివాదంపై స్పందించిన అసదుద్దీన్ తాను చేసిన నినాదాన్ని సమర్థించు కున్నారు. ఇలా అనడంలో తప్పులేదన్నారు. రాజ్యాంగంలో ఎక్కడా కూడా ఇలా నినాదాలు చేయొద్దనే నిబంధనలు లేవని తెలిపారు. పాలస్తీనా గురించి గాంధీ ఏమన్నారో చదవాలని సూచించారు. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తాజా వివాదంపై స్పందిస్తూ. ఫిర్యాదులు అందాయని నిబంధ నలు ఏం చెబుతున్నాయో పరిశీలిస్తామన్నారు. అయితే కొంత మంది లాయర్లు సైతం అసదుద్దీన్ జై పాలస్తీనా అని ప్రమాణ స్వీకారం అనంతరం నినాదాలు చేయడంపై ఫిర్యాదు చేశారు.

# ఫిరాయింపులకు ఆద్యుడు కెసిఆరే

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్ అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేసీఆర్ లాక్కున్నారని గుర్తు చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు

### జీవన్ రెడ్డి సేవలను వినియోగించుకుంటాం

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూనిన అంశంపై రేవంత్ మాట్లాడుతూ, జీవన్ రెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకుంటుందన్నారు. జీవన్ రెడ్డి చర్యల వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని చూశారన్నారు.కాంగ్రెస్ పట్ల జీవన్ రెడ్డికి ఉన్న నిబద్ధత వారికి అర్థం కాదని పరోక్షంగా బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. హైకమాండ్ హామీతో . జీవన్ రెడ్డి సలహాలు ఎప్పుడూ తీసుకుంటామన్నారు.

### త్వరలో కొత్త పిసిపి అధ్యక్షుడు

కొత్త పీసీసీ చీఫ్‌ను నియమించాలని హై కమాండ్‌కు చెప్పినట్లు రేవంత్ వెల్లడించారు. మూడేళ్ల తన పదవి కాలం ముగిసిందన్నారు. సమర్థవంతమైన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నారు. అభివృద్ధి పనుల కోసం మంత్రులు కేంద్ర మంత్రులను కలుస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. ఏకకాలంలో రుణమాఫీ అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఏపీ, తెలంగాణ వివాదాల గురించి స్పందిస్తూ.. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటామన్నారు.

### సజావుగా ఎన్నికలు నిర్వహించాం..

రాష్ట్రంలో సజావుగా ఎన్నికలు నిర్వహించామని, ఎన్నికల నిర్వహణపై కేంద్రం కూడా తమ ప్రభుత్వంపై ఎటువంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఇదే సమయంలో ఎపిలో 50మందికి పైగా అధికారులపై ఆరోపణలు రావడంతో బదిలీలు అయ్యారని గుర్తు చేవారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ ప్రత్యర్థులు ఆరోపణలు చేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో రాజకీయ ప్రేరేపిత కేసు ఒక్కటీ పెట్టేలేదని సీఎం క్లారిటీ ఇచ్చారు.

### విద్యుత్ విచారణ కమిషన్ పై..

విద్యుత్‌పై విచారణ కమిషన్‌ను తాము ప్రతిపాదించలేదన్నారు. మంత్రి వర్గంపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయొద్దన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పదేళ్ళు పాలించిన వారు 42వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు 150 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గానూ స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబీ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వోబీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం, నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు.కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ, పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు.ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి సాగునీరందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. రూ.70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు.

### మంచినీటి సరఫరా అభివృద్ధి పథకంకు శంకుస్థాపన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమృత్ 2.0 124.48 కోట్ల నిధుల ద్వారా మంచినీటి సరపరా అభివృద్ధి పథకంకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు తదితరులున్నారు.

# ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది.. సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు : కేసీఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27: తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన.. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘటించారు.తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. “తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్రలోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. “పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది” అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు” అని కేసీఆర్ వివరించారు.

### తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పింది..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేదన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.



### బీఆర్ఎస్‌ను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుంది..

తెలంగాణ కోసం సాగిన మన 25 ఏండ్ల సుధీర్ఘ ప్రయాణం ఆగలేదు, అయిపోలేదు. నాడు ఎన్టీఆర్‌ని తిరిగి ఎట్లైతే ప్రజలు గద్దె మీద కూర్చోబెట్టారో అంతకన్నా గొప్పగా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరిగి ఆదరిస్తారని.. అంతకంటే రెట్టింపు మద్దతుతో మనలను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుందని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ అధినేత ప్రకటించారు.

### బీఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రోజు రోజుకు దిగజారుతున్నదన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిచ్చెన మెట్లు ఎక్కేది పోయి మొదటి దశలోనే మెట్లు దిగ జారుకుంటూ వస్తున్నదని విశ్లేశించారు. పార్టీ అనేది నాయకులను సృష్టిస్తదని, నాయకులు పార్టీలోకి వచ్చి పోతుంటారని కొంతమంది నాయకులు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎటువంటి తేడా రాదని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలున్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని సందర్శకుల చప్పట్ల నడుమ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ బీ ఫాం ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయిలుగా తయారౌతారని కేసీఆర్ తెలిపారు.ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బీఆర్ఎస్‌ను ఆదరిస్తారని అప్పటిదాకా ఓపికతో ప్రజా సమస్యలపైన దృష్టి సారించాలని, పట్టుదలతో ప్రజల నడుమనే జీవించాలని కార్యకర్తలకు అధినేత పిలునిచ్చారు.గురువారం ఆర్మూర్,హుజూరాబాద్ నియోజక వర్గాలకు చెందిన నేతలు కార్యక ర్తలు వందలాదిగా ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి తరలివ చ్చారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కేసీఆర్ ఫోటోలు దిగారు.మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్, దుండిగల రాజేందర్,చైర్మన్లు,సర్పంచులు, తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్తుండగా.. రైలు ఢీ కొని వృద్ధుడు మృతి

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్27:ఇంట్లో తిరుపతి దేవస్థానానికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వచ్చిన ఓ వృద్ధుడిని రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం..నిజామాబాద్ ప్రాంతానికి చెందిన చెందిన ఎక్కెరల పెద్దరాజు (69) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా, దైవ దర్శనానికి తిరుపతికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. ఈ క్రమంలో మౌలాలి-చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచా రం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మత్తడి దునికిన కోపుల నీళ్లు

**- నవలకు తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర స్థాయి పురస్కారం - జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట దామోదర్**



**తొలి అక్షరం/మానుకోట,జూన్27:** తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు 2024 సంవత్సరానికి గాను తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రకటించింది.ఇందులో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వెన్నం ఉపేందర్ రచించిన 'మత్తడి దునికిన కోపుల నీళ్లు'నవలకు చోటు దక్కడం అభినందనీయం.నవలలో పొందుపరచిన భావాలు చదువరుల గుండె లోతుల్లోకి సూటిగా దూసుకువెళ్ళేలా పదాల కూర్పు కోసం రచయిత పడిన కష్టానికి ఈ పురస్కారం ద్వారా సముచిత గౌరవం దక్కిందని నా అభిప్రాయం. అంతటి మహత్తర నవల మీద సమీక్ష రాసే అదృష్టం నాకు కలిగినందుకు చాలా సంతోషంగా ఉంది.పూర్తి గ్రామీణ నేపథ్యం నుండి స్వయం కృషితో అంచెలంచెలుగా ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికీ,ఒదిగి ఉండడం డా.ఉపేందర్ లాంటి కొందరికే సాధ్యం.ఇంతటి గొప్ప రచయిత కలం నుండి పాఠకుల మది దోచుకునే మరిన్ని రచనలు జాలువారాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# చెత్తను పిచ్చి చెట్లను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్27:** మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని ఖమ్మం నుంచి వరంగల్ ప్రధాన జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి మురికి కాలువ ప్రక్కన విపరీతమైన చెత్తా,చెదారం కూడి ఉండడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడంతో ఆయన స్పందించి కాలువ పక్కన ఉన్నటువంటి చెత్తను,చెట్లను కాలువలో ఉన్నటువంటి చెత్తాచెదారం గ్రామపంచాయతీ సిబ్బంది తో తొలగించడం జరిగింది.

# చెట్టు పైకి ఏక్కి మందు డబ్బాతో రైతు ఆత్మహత్య యత్నం

**- ఒక గంట సేపు రైతు ఆందోళన**

**- కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్27:** నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం స్టేజ్ గ్రామ శివారు హజ్య తండాకు చెందిన భూక్యా బాలు సుమారు ఎకరం భూమిని పట్టా చేయడం లేదని బాధిత రైతు ఆరోపించాడు.రైతు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సర్వేయర్ తో తన భూమిని పట్టా చేస్తున్న క్రమంలో కొంతమంది రైతులు అడ్డుకొని తన భూమిని కొలిపించడం లేదని ఆయన అన్నారు.దీంతో గురువారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఉన్న చెట్టు పైకెక్కి పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నం చేశాడు.దీంతో తాహసిల్దార్ నాగరాజు బాధిత రైతుతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు.దీంతో తాహసిల్దార్ హామీతో రైతు బాలు కిందికి దిగాడు. అధికారులు వెంటనే తన సమస్యను పరిష్కరించాలని రైతు కోరాడు.



## వర్షపు నీరు నిలవకుండా

# పటిష్ట చర్యలు చేపట్టాలి

**- జోన్‌లో పలు ప్రాంతాలలో విస్తృత పర్యటన**

**- జడ్సీ ఉపేందర్‌రెడ్డి**

**తొలి అక్షరం/శేర్లింగంపల్లి,జూన్27:** వర్షాకాలం నేపథ్యంలో జోన్ వ్యాప్తంగా ఎక్కడా ముంపు సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు.ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయటం ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి జడ్సీగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రెడ్డి ఇంజినీరింగ్, బయోడైవర్సిటీ, సానిటేషన్, విద్యుత్ విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నెక్టార్ గార్డెన్,త్రిషూల్ గ్రాండ్,బయో డైవర్సిటీ,నెక్టార్ గార్డెన్, లింగంపల్లి ఆర్‌యూబీ, బయో డైవర్సిటీ కూడలి ప్రాంతాలలో గురువారం విస్తృత పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా వర్షాలకు నీరు నిలిచే ప్రాంతాలను అక్కడ చేపడుతున్న బాక్స్? డ్రైన్లు సహా ఇతర నిర్మాణాలను జడ్సీ పరిశీలించారు. అనంతరం జడ్సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ... వర్షాకాలం పూర్తయ్యే వరకు సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.వాహనాల రాకపోకలకు ఏమాత్రం ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నాలాల్లో డీసిల్టింగ్ చేపట్టడంతో పాటు మ్యాన్ హెూళ్లు నాలా వంతెనల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వరద నీటి ప్రవాహానికి ఆటం కంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. విద్యుత్ స్తంభాలను షిఫ్ట్? చేయాలని అధికారులను ఆదేశించారు. వరద మళ్లింపు నిర్మాణ బాక్స్? డ్రైన్లు,ఇతర నిర్మాణ పనులను పూర్తి చేయటంలో జాప్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈదురు గాలులు సహా ఇరత కారణాలతో రహదా రులపై పడే చెట్లను,ఇతర గ్రీన్ వేస్ట్?ను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు.జడ్సీ వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి,ఎస్ఈ శంకర్,ఈఈ శ్రీనివాస్,పట్టణ ప్రణాళిక ఏసీపీ మెహ్రా,వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్,డీఈ,ఏఈ ఇతర అధికారులున్నారు.



# నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి

**- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్27:** నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు,భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి గ్రామం లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డుల పనులు రాజీవ్ నగర్ లోని రూ.15లక్షలతో నూతనంగా చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను కాలనీ వాసులతో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు... ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు, శ్రీనివాస్, ప్రభాకర్,మురగ,మన్నే రమేష్, రంగస్వామి,చిన్న శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మల్లేష్,గోపన్ పల్లి,రాజీవ్ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండవ విడత మంత్రివర్గ విస్తరణలో దొంతికి దక్కేనా అవకాశం?

**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట)జూన్27:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి విడతలోనే మంత్రి పదవి వస్తుందని ఆశించిన నర్సంపేట శాసనసభ్యులు,దొంతి మాధవరెడ్డి కి ఢిల్లీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా పార్టీ వర్గాలు గుస గుస లాడుతున్నాయి.అయితే మంత్రివర్గ కూర్పులో సామాజిక వర్గాల సమికరణలు,పార్టీ రాష్ట్రస్థాయి నేతలు దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేకపోయారు.అయితే రెండవ విడత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా విసృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో,ఈసారి తప్పకుండా దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని ఆయన అభిమానులు కొండంతఆశతోఎదురుచూస్తున్నారు దొంతి మాధవ రెడ్డి అభిమానులు ఏది ఏమైనా దొంతికి మంత్రి పదవి ఖాయమని కొందరువాదిస్తున్నారు . దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి వస్తే నర్సంపేట నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇక్కడ ఎవరు మంత్రి పదవిని ఆశించలేదు.నర్సంపేట చరిత్రలో తొలిసారిగామంత్రిపదవిదక్కించుకున్న ఘనత దొంతి మాధవరెడ్డి కి దక్క నున్నది.అయితే మాస్ ఫాలోయింగ్ అధికంగా ఉననేతగా దొంతి మాధవ రెడ్డికి ఒక పేరు ఉంది.మంత్రి పదవి వస్తే రాష్ట్రస్థాయిగా అభిమానులను చూడగోనే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నట్టుగా పార్టీ వర్గాలు అభిమానులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా మంత్రి పదవికి అర్హతగల వ్యక్తిగా దొంతి పై ప్రజలు, అభిమానులు చర్చించుకోవడంతో నర్సంపేటలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారిందని చెప్పవచ్చు.



# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్సీ "తక్కళ్లపల్లి"



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్27:** ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు చిన్నారి లక్ష్మి ప్రసన్నను ఆశీర్వదించారు.గురువారం స్థానిక అమూల్య గార్డెన్లో జరిగిన పంక్షన్ లో నెల్లికుదురు మండలం మదనతుర్తి గ్రామానికి చెందిన నాయకులు కొప్పు శ్రీనివాస్ రాధిక ల కుమార్తె లక్ష్మీ ప్రసన్న శారి ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పట్టువస్త్రాలు అందజేశారు.చిన్నారిని ఆశీర్వదించిన వారిలో స్థానిక మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి,తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జిలుకర యాలాద్రి, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు మంగలపల్లి కన్న రవి నాయక్, దాసరి ప్రకాష్,అమూల్య గార్డెన్ యజమాని కూరపాటి వెంకటేశ్వ ర్లు తదితరులు పాల్గొన్నగా కాంగ్రెస్ నేతలు సైతం చిన్నారి "లక్ష్మి ప్రసన్న"ను ఆశీర్వదించగా నెల్లికుదురు మండలం మదనథుర్తి గ్రామానికి చెందిన నాయకులు కొప్పు శ్రీనివాస్ రాధిక ల కుమార్తె లక్ష్మి ప్రసన్న శారీ పంక్షన్ కు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతలు హాజరైచిన్నారిని ఆశీర్వదించారు.చిన్నారిని ఆశీర్వదించిన వారిలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి,గంకిడి ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు మంద అశోక్‌లు పాల్గొన్నారు.



# సిగ్గుమాలిన పనులు చెయ్యొద్దని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే చెప్తున్నారు: జగదీష్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్, 27 జూన్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ బీ ఫామ్ పైన గెలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చట్ట వ్యతిరేకమైన పని. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఇద్దరి సభ్యతం రద్దు కావాలన్నారు. పోచారం, సంజయ్ పై అనర్హత పిటిషన్ ఇచ్చేందుకు నిన్నటి నుండి స్పీకర్ అపాయింట్ మెంట్ కోసం ఎదురుచూస్తున్నామని. కానీ స్పీకర్ తమకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దీంతో మాకున్న ఇతర మార్గాల ద్వారా ఒకటి స్పీడ్ పోస్టు, ఇంకోటి ఈ మెయిల్ ద్వారా ఇద్దరిపై అనర్హత వేటు వెయ్యాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని. స్పీకర్ యాక్షన్ తీసుకోకపోతే న్యాయ పరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. పాంచ్ న్యాయ్ మేనిఫెస్టోలో పార్టీ




ఫిరాయింపులకు వ్యతిరేకం అని చెప్పారని, మళ్ళీ ఇప్పుడు వారే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి సిగ్గుమాలిన పనులు చెయ్యొద్దని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే చెప్తున్నారని అన్నారు. మా హయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లే కేసీఆర్ దగ్గరకు వచ్చి కండువాలు కప్పుకున్నారని, చట్టం ప్రకారం 2-3 వంతు మా పార్టీలో జాయిన్ అయ్యారని గుర్తు చేశారు.

---

# ప్రజల తరుపున రాష్ట్ర ప్రభుత్వం పోరాటానికి సిద్ధం కావాలి: కూనంనేని సాంబశివరావు

**- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోంది- కేసీఆర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడింది - కిషన్ రెడ్డి సౌమ్యుడుగా ఉంటూ తెలంగాణ ప్రజలను మోసం చేశాడు**

తొలి అక్షరం/హైదరాబాద్, 27 జూన్ : సింగరేణి లేని తెలంగాణను ఊహించుకోలేమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. సింగరేణి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. తెలంగాణ వస్తే బొగ్గు గనులు మనకు ఉంటాయని, గనుల్లో మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భావించామని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన మాటకు భిన్నంగా వ్యవహరించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ రాసిచ్చారని, కేసీఆర్ చేసిన పాపానికి



సింగరేణి ప్రమాదంలో పడిందని ఆరోపించారు. అదానీ, అంబానీలు కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నారని, ఈ కుట్రకు కేసీఆర్ సహకరించారన్నారు. సింగరేణి లేకపోతే బొగ్గు ఆధారిత పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బొగ్గు గనులను ప్రైవేట్ కు అమ్మేస్తున్నారని, ఇప్పటికే కోయగూడెం ఇచ్చేశారన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయము అని చెప్పిన కిషన్ రెడ్డి, ఇటీవల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యత చేపట్టగానే కిషన్ రెడ్డి అబద్దాలు చెప్పాడన్నారు. తాజాగా కొత్త బొగ్గు గనుల ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే మోడీ కుట్రలో కిషన్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. కిషన్ రెడ్డి సౌమ్యుడుగా ఇన్ని రోజులు అనుకున్నామని, కానీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడన్నారు.గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన బొగ్గు గనుల లీజు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించినందుకు కిషన్ రెడ్డి సిగ్గుపడాలని, సింగరేణినీ కాపాడాల్సిన బాధ్యత సీపీఐ పైన ఉందన్నారు. ఈ క్రమంలోనే జులై 5న బంద్ నిర్వహిస్తున్నామని, 15 రోజుల పాటు నిరాహార దీక్షలు కలెక్టరేట్ లను ముట్టడిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వేలం విషయంలో ధైర్యంగా ఉండాలని, ప్రజల తరుపున రాష్ట్ర ప్రభుత్వం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

---

# ఫామౌస్ గ్యారేజీలో కారు రిపేరు అయ్యేనా?

**- కీలక నేతలతో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ భేటీలు**

**- ప్రధాన ప్రతిపక్షం హెూదా పోకుండా పకడ్బందీ వ్యూహాలు**

**- మారబోము అంటూనే పార్టీ మారుతున్న బీఆర్ఎస్ నేతలు**

తొలి అక్షరం/సిద్దిపేట, 27 జూన్ : పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు కారు నుండి జంప్ అయ్యారు. దీంతో గులాబీ బాస్ రంగంలోకి దిగారు. నష్టనివారణ చర్యలకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్ష హెూదా పోకుండా పకడ్బందీ వ్యూహం రచిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలతో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో భేటీలు నిర్వహిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి 39 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఇందులో ఇప్పటికే దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లా వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరారు. అంతకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ లో నిర్వహించిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపొందింది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 33కు తగ్గిపోయింది. మరికొంత మంది కూడా కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. అసెంబ్లీ సమావేశాల నాటికి బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసే దిశగా కాంగ్రెస్ అడుగులు




వేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. దీనికి చెక్ పెట్టేందుకు కేసీఆర్ అస్త్రాలను సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ ఎత్తులకు పైఎత్తులో భాగంగానే బీఆర్ఎస్ నేతలతో వరుస భేటీలకు ప్లాన్ వేసినట్లు సమాచారం. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం హెూదా పోకుండా పకడ్బందీ వ్యూహాలు రచిస్తున్నట్లు పార్టీ నేత ఒకరు తెలిపారు.ఎర్రవెల్లి ఫాం హౌజ్ లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రతి రోజు భేటీ అయ్యేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారు. ఒక్కొక్కరితో విడిగా మాట్లాడాలని, వారి సమస్యలను తెలుసుకోవాలని భావిస్తున్నారు. వారిలో భరోసా నింపడంతోపాటు మనోధైర్యం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను వివరించి వారిని మానసికంగా సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో మంగళవారం నుంచి సమావేశాలు స్టార్ట్ చేశారు పార్టీ మారుతారనే ప్రచారం జరగడంతో భద్రాచలం, స్టేషన్ ఘన్ పూర్, బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు గతంలో కేసీఆర్ ను కలిశారు. పార్టీ మారబోమని ప్రకటించారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు మరికొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతున్నది. అయితే కేసీఆర్ నిర్వహించే భేటీల్లో పాల్గొన్న వారికి ఎలాంటి హామీ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అసలు ఈ భేటీలు ఏమేరకు ఫలితాలిస్తాయనే దానిపై పార్టీలో చర్చనీయాంశమైంది.

# ఖరీఫ్ సీజనల్ పంటలపై రైతులకు అవగాహన సదస్సు

తొలి అక్షరం/కేసముద్రం,జూన్27: కల్వల గ్రామ పంచాయతీ పరిధిలో కెవికె మల్యాల సైంటిస్ట్ లు డాక్టర్ ఎన్.కిషోర్,డాక్టర్ ఇ.రాంబాబు లో చే ఖరీఫ్ సీజన్ లో పత్తి,వరి,పసుపు,మిరప, మొక్కజొన్న,వెదజల్లే పద్ధతి లో వరి,హెచ్డిపిఎస్ కాటన్,ఆయిల్ ఫామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు యాజమాన్య పద్ధతులు పై రైతులకి అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈ ఓ మేఘన,కార్యదర్శి అరుణ్ జ్యోతి,గ్రామ రైతులు పాల్గొన్నారు.




# జ్వరం-వరం



జ్వరపడిలేచినవాడికి చారన్నమె పరమాన్నం
పదవివూడిపోయినోడికి అంతా అగుపడె ఆత్మీయం
అప్పుడపుడు జ్వరపడితే ఆరోగ్యం తెలుస్తుంది
దర్జాగా కూర్చుంటే అర్జిపెట్టినోడి నొప్పేంటని?
ముదిమితోటి వచ్చె మరుపు సహజమె అందరికీ
పదవితోటి వచ్చేటిది కోమాలాంటిది కొందరికి..!!

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), జూన్27:

- శ్యామ్ తెన్నేటి

# ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం నిర్వహించిన గోగుల ప్రతాప్ రెడ్డి



తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),జూన్27: నియోజకవర్గ పరిధిలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలా నాటిన మొక్కను పరిరక్షిస్తే అది మనల్ని మన పర్యావరణాన్ని తిరిగి రక్షిస్తుందనే ఉద్దేశంతో నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి ఏక్ పేడ్ మా కే నామ్ అమ్మకోసం ఒక మొక్క కార్యక్రమాన్ని తన కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాణా ప్రతాప్ రెడ్డి తల్లిదండ్రులు,సోదరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# దశదినకర్మకు సహాయం అందించిన డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



తొలి అక్షరం/చేన్నారావుపేట(నర్సంపేట),జూన్27: నర్సంపేట నియోజక వర్గంలో కొద్దీ రోజుల క్రితం పట్టణంలో 3 వ వార్డు వల్లభ్ నగర్ కి చెందిన లింగాల నిర్మల అనారోగ్యం కారణంగా మృతిచెందిన విషయం తెలిసి బీజేపీ వరంగల్ జిల్లా నాయకు లు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దశదిన కర్మకు సహాయం చేసిన 50 కేజీల బియ్యం ను మృతురాలి కుటుంబానికి అందచేసిన తప్పెట్ల సతీష్,ముత్యాల శ్రీనివాస్,కేశపాక బాబు, బోటిక అవినాష్,చెంచు సుజిత్, శ్రావణ్,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.


# కరెంట్ షాక్‌తో రైతు మృతి






తొలి అక్షరం/కేసముద్రం,జూన్27: కేసముద్రం మండలం తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన రైతు వాలేరు ప్రకాష్ (40)వ్యవసాయ బావి దగ్గర పొలంనారు మడికి నీరు పెట్టే క్రమంలో మోటర్ నడవనందున విద్యుత్ ట్రాన్స్ఫారం నుంచి వచ్చిన సర్వీస్ వైర్ ను సరి చేసే క్రమంలో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుడికి భార్య సరోజన,కుమారులు నాగేష్,బిష్మంత్ లు ఉన్నారు.ఈ సంఘటనతో తాళ్లపూసపల్లి గ్రామంలో విషాదం ఛాయలు నెలకొన్నాయి.

# నాకౌట్‌లో చేతులెత్తేసిన కోహ్లీ.. అతడి ఫెయిల్యూర్‌కు రీజన్ ఇదే!



భారత్-ఇంగ్లండ్ మధ్య నాకౌట్ ఫైట్ మొదలైంది. టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్?కు దిగింది. అయితే జట్టుకు మంచి స్టార్ట్ లభించలేదు. విరాట్ కోహ్లీ-రోహిత్ శర్మ కలసి తొలి వికెట్?కు 19 పరుగులు మాత్రమే జోడించారు.9 పరుగులు చేశాక కోహ్లీ ఔట్ అయ్యాడు. రీస్ టోప్లే బౌలింగ్?లో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రూమ్ తీసుకొని బాల్?ను గట్టిగా బాదాలని ప్రయత్నించాడు కోహ్లీ. కానీ అతడి బ్యాట్?ను దాటిన బంతి వెళ్లి వికెట్లను గిరాటేసింది. సెమీస్?లో చెలరేగి ఆడతాడని అనుకుంటే.. కోహ్లీ మళ్లీ చేతులెత్తేశాడు. అతడి ఫెయిల్యూర్?కు పలు కారణాలు కనిపిస్తున్నాయి. అతడు ఔట్ అయిన షాట్?ను గమనిస్తే.. ఆ సమయంలో కోహ్లీ బాడీ షేప్?లో లేదు.భారీ షాట్ ఆడాలని ముందే ఫిక్స్ అయిన కోహ్లీ ఈ క్రమంలో బ్యాలెన్స్ కోల్పోయాడు. అలాగే బాల్ లైన్ కూడా మిస్సయ్యాడు. ఈ మ్యాచ్?కు ఆతిథ్యం ఇస్తున్న గయానా వికెట్ చాలా కఠినంగా ఉంది. బంతి అస్సలు బౌన్స్ అవడం లేదు. పిచ్?పై పడ్డాక బంతి అనూహ్యంగా లో అవుతోంది. దీంతో షాట్ మేకింగ్ కష్టంగా మారింది. ఇక్కడ పరుగులు చేసేందుకు బ్యాటర్లు ఆపసోపాలు పడుతున్నారు. క్రీజులో సెటిలైతే పరుగులు వచ్చే అవకాశం ఉంది. కానీ కోహ్లీ మాత్రం దూకుడు మంత్రాన్ని జపించి వికెట్ పారేసుకున్నాడు. చెత్త షాట్ సెలెక్షన్?తో క్రీజును వీడాడు. అతడి అనవసర దూకుడు టీమ్ కొంప ముంచింది. బౌన్స్ లేని కఠిన వికెట్ మీద నిలదొక్కుకోవడం కోసం కాకుండా కోహ్లీ అగ్రెసివ్?గా వెళ్లాలని డిసైడ్ అవ్వడం భారత్?కు శాపంగా మారింది. టైమింగ్?తో షాట్లు కొట్టే కోహ్లీ అలా కాకుండా బంతిని బలంగా బాదాలని చూడటం ఇంగ్లండ్?కు వరమైంది. మరి.. కోహ్లీ ఫెయిల్యూర్?కు ఇంకా ఏమైనా రీజన్స్ ఉన్నాయని మీరు భావిస్తే కామెంట్ చేయండి.

# వర్షంతో ఆగిన మ్యాచ్.. నెమ్మదిగా ఔట్ ఫీల్డ్

భారత జట్టు 50 పరుగుల వ్యవధిలో విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ వికెట్లను కోల్పోయింది. మూడో ఓవర్‌లో రీస్ టాప్లీ బౌలింగ్‌లో కోహ్లి (9 పరుగులు) ఔటయ్యాడు.కాగా, పవర్‌ప్లే చివరి ఓవర్‌లో పంత్ (4 పరుగులు) సామ్ కుర్రాన్‌కు బలయ్యాడు. బెయిర్‌స్టో చేతికి చిక్కాడు.8 ఓవర్లు ముగిసేసరికి భారత జట్టు స్కోరు 2 వికెట్ల నష్టానికి 65 పరుగులుగా నిలిచింది. కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ క్రీజులో ఉన్నారు.ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా నేల తడిసి ఔట్‌ఫీల్డ్ నెమ్మదిగా ఉంది. గయానాలో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉంది.టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నేడు గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో సెమీస్‌లో ఇంగ్లండ్‌తో టీమిండియా తలపడనుంది. ప్రస్తుతానికి గయానాలో వర్షం ఆగిపోయింది.మ్యాచ్ జరిగే సమయానికి కూడా గయానాలో వర్షం పడే అవకాశం 75% ఉంది. రిజర్వ్ డే లేదు. మ్యాచ్ జరగకపోతే సూపర్-8 రౌండ్‌లో గ్రూప్ టాపర్‌గా నిలిచిన భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఇంగ్లండ్ జట్టు దాని గ్రూప్‌లో రెండవ స్థానంలో ఉంది. కాబట్టి ఆ జట్టు నష్టపోయే అవకాశం ఉంది.టీమిండియా సెమీ-ఫైనల్‌కు రిజర్వ్ డే లేనప్పటికీ, మ్యాచ్‌కు 250 నిమిషాలు (4 గంటలు) అదనపు సమయం ఇచ్చారు. అందువల్ల వర్షం ఆగితే మ్యాచ్‌ని




ఎలాగైనా ముగించవచ్చు.**జట్లు:**భారత్ (ప్లేయింగ్ %శ×%): రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా.ఇంగ్లండ్ (ప్లేయింగ్ %శ×%): ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్(కెప్టెన్, కీపర్), జానీ బెయిర్‌స్టో, హ్యారీ బ్రూక్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్‌స్టోన్, సామ్ కర్రాన్, క్రిస్ జోర్డాన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, రీస్ టోప్లీ.

# భారత్ వల్లే అఫ్ఘానిస్థాన్‌కు ఘోర పరాజయం.. మైకేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు!



టీ20 ప్రపంచకప్ 2024లో సంచలన ప్రదర్శనతో తొలిసారి సెమీఫైనల్‌కు అర్హత సాధించిన అఫ్గానిస్థాన్.. కీలక పోరులో దారుణంగా విఫలమైంది. సౌతాఫ్రికాతో గురువారం ఉదయం ట్రినిడాడ్ వేదికగా జరిగిన తొలి సెమీఫైనల్లో 9 వికెట్ల తేడాతో చిత్తయ్యింది.బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై అఫ్గానిస్థాన్ 56 పరుగులకే కుప్పకూలింది.అనంతరం సౌతాఫ్రికా 8.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి 67 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. దాంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే సెమీఫైనల్లో ఘోర పరాజయం ఎదుర్కొన్న జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంది. అయితే అఫ్గానిస్థాన్ ఘోర పరాజయానికి టీమిండియానే ప్రధాన కారణమని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ఆరోపించాడు.టీమిండియాకు ఐసీసీ ఇచ్చిన అధిక ప్రాధాన్యతోనే అఫ్గానిస్థాన్ జట్టుకు అన్యాయం జరిగిందన్నాడు. టీమిండియాకు అనుకూలంగా ఉండే షెడ్యూల్ రూపొందించడంతో అఫ్గానిస్థాన్ ఆటగాళ్లకు సెమీఫైనల్‌కు కావాల్సిన ప్రాక్టీస్ లభించలేదన్నాడు.'సోమవారం రాత్రి సెయింట్ విన్సెంట్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన అఫ్గానిస్థాన్ జట్టు.. టీమిండియాకు అనుకూలంగా ముందే నిర్ణయించిన షెడ్యూల్ కారణంగా ట్రినిడాడ్ వెళ్లాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తు వారి ట్రినిడాడ్ విమానం నాలుగు గంటలు ఆలస్యమైంది. దాంతో అఫ్గాన్ ఆటగాళ్లకు సరైన విశ్రాంతి లేకపోవడంతో పాటు ప్రాక్టీస్‌కు సమయం లేకుండా పోయింది. ఇది అత్యంత దారుణమైన విషయం.'అని మైకేల్ వాన్ ట్వీట్ చేశాడు.అంతేకాకుండా ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా సాయంత్ర వేళ ఆడలేదన్నాడు. భారత ప్రేక్షకులకు అనుకూలంగా ఉండే విధంగా ఓ సెమీఫైనల్ మ్యాచ్‌ను ముందుగానే గయానా వేదికగా షెడ్యూల్ చేశారన్నాడు. దాంతో ఇతర జట్లకు అన్యాయం జరిగిందని మైకేల్ వాన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.మైకేల్ వాన్‌తో పాటు మార్క్ బట్చర్, ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కూడా ఐసీసీ తీరును తప్పుబట్టారు. టీమిండియా టీవీ ప్రేక్షకుల కోసం ఐసీసీ ఇలా ముందే షెడ్యూల్ ఖారరు చేసిందని బట్చర్ అసహనం వ్యక్తం చేశాడు. దాంతోనే ఏ ఒక్క కామెంటేటర్ కూడా ఈ టోర్నీ జరిగే తీరు గురించి మాట్లాడటం లేదని, వాళ్లంతా ఐసీసీ బానిసల్లా తయారయ్యారని ఘాటుగా విమర్శించాడు.

# టీమిండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. మ్యాచ్ మొదలవక ముందే!



భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగే నాకౌట్ పోరు కోసం అభిమానులు ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉన్నారు. ఈ మహా సమరం ఎప్పుడు మొదలవుతుందా అని ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారు.ఆల్రెడీ ఒక ఫైనలిస్ట్ ఎవరో తేలిపోయింది. మొదటి సెమీఫైనల్?లో డేంజరస్ ఆఫ్ఘానిస్థాన్?ను చిత్తుగా ఓడించి తుదిపోరుకు బెర్త్?ను కన్ఫర్మ్ చేసుకుంది సౌతాఫ్రికా. దీంతో ఇంకో ఫైనలిస్ట్ ఎవరో తెలుసుకోవాలని క్రికెట్ లవర్స్? ఈగర్?గా వెయిట్ చేస్తున్నారు. టీమిండియా-ఇంగ్లండ్ పోరుకు ఆతిథ్యం ఇస్తున్న గయానా పిచ్ ఎలా స్పందిస్తుంది? ఎవరికి ఎక్కువ సపోర్ట్ లభిస్తుంది? మ్యాచ్?ను ఎవరు మలుపు తిప్పుతారు? అనే అంశాలపై అభిమానులు డిస్కస్ చేస్తున్నారు. ఈ తరుణంలో ఫ్యాన్స్‌కు ఓ బ్యాడ్ న్యూస్.భారత్-ఇంగ్లండ్ నాకౌట్ ఫైట్ కోసం ఎదురు చూస్తున్న అభిమానులకు బ్యాడ్ న్యూస్. మరికొన్ని నిమిషాల్లో ఈ మ్యాచ్ మొదలుకానుంది. అయితే ఈ మ్యాచ్?కు హోస్ట్?గా ఉన్న గయానా స్టేడియం దగ్గర జోరున వర్షం కురుస్తోంది. టాస్?కు ఇంకా 2 గంటల టైమ్ కూడా లేదు. దీంతో వరుణుడు శాంతిస్తాడా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది. ఈ సెమీఫైనల్ మ్యాచ్?కు రిజర్వ్ డే కూడా లేదు. కాబట్టి వాన వల్ల మ్యాచ్ రద్దయితే ఏంటని అందరూ టెన్షన్ పడుతున్నారు. అయితే ఒకవేళ మ్యాచ్ రద్దయితే సూపర్-8 దశలో టేబుల్ టాపర్?గా ఉన్న టీమిండియా ఫైనల్‌కు చేరుతుంది.మ్యాచ్ రద్దయితే తమ జట్టు మెగాటోర్నీ నుంచి ఇంటిదారి పట్టే ప్రమాదం ఉండటంతో వర్షం ఆగాలని ఇంగ్లీష్ టీమ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మ్యాచ్ జరగాలని, లేకపోతే తమ ఆశలు గల్లంతు అవుతాయని టెన్షన్ పడుతున్నారు. మరోవైపు భారత? అభిమానులు మాత్రం మ్యాచ్ జరిగినా, జరగకపోయినా ఫైనల్ చేరేది రోహిత్ సేనేనని బల్ల గుద్ది చెబుతున్నారు. రద్దయితే గ్రూప్ టాపర్?గా తుదిదశకు చేరుతుందని.. ఒకవేళ మ్యాచ్ సాధ్యమైతే ఇంగ్లండ్?ను చిత్తు చేసి టైటిల్ ఫైట్?కు క్వాలిఫై అవుతుందని ధీమాగా చెబుతున్నారు. మరి.. భారత్-ఇంగ్లండ్ పోరు కోసం మీరెంతగా ఎదురు చూస్తున్నారో కామెంట్ చేయండి.

# ఆ ఒక్క ఆలోచన రోహిత్‌ను మార్చేసింది.. ఈ సక్సెస్‌కు అదే కారణం: మాజీ క్రికెటర్




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పొట్టి వరల్డ్ కప్‌లో దుమ్మురేపుతున్నాడు. తన బ్యాట్ పవర్?తో ప్రత్యర్థి బౌలర్లకు ఓ రేంజ్‌లో పోయిస్తున్నాడు. అతడ్ని చూస్తేనే అవతలి జట్లు జడుసుకుంటున్నాయి.ఇప్పటిదాకా జరిగిన మ్యాచుల్లో కలిపి అతడు 191 పరుగులు చేశాడు. గత మ్యాచ్?లో ఆస్ట్రేలియా మీద 41 బంతుల్లోనే 92 పరుగులు చేశాడు. కంగారూ బౌలర్లను ఊచకోత కోశాడు. ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. కొడితే బంతి గ్రౌండ్ దాటాల్సిందే అనేలా అతడి బ్యాటింగ్ సాగింది. కమిన్స్ బౌలింగ్?లో హిట్?మ్యాన్ కొట్టిన ఓ బంతి ఏకంగా స్టేడియం అవతల పడింది. సూపర్ పోరులో రెచ్చిపోయిన భారత సారథి.. నాకౌట్ ఫైట్?లో ఇంగ్లండ్ మీద కూడా ఇదే విధంగా ఆడాలని అనుకుంటున్నాడు.ఇక, సాధారణంగా క్రికెట్?లో రికార్డులకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తారు. ఫలానా బౌలర్ ఈ రికార్డు సాధించాడు, ఫలానా బ్యాటర్ ఈ ఫీట్?ను అందుకున్నాడంటూ ఫ్యాన్స్ తమ అభిమాన ఆటగాళ్ల గురించి గొప్పగా చెప్పుకుంటారు. ప్లేయర్లు కూడా రికార్డులను అందుకోవడం అఛీవ్‌మెంట్‌గా భావిస్తారు. అయితే రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు మాత్రం రికార్డుల కోసం కాకుండా గెలుపే లక్ష్యంగా ఆడుతుండటం గమనించే ఉంటారు. మొన్న ఆసీస్?తో మ్యాచ్?లో సెంచరీ చేసే ఛాన్స్ ఉన్నా రోహిత్ షాట్?కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. రికార్డుల రారాజు అయిన కోహ్లీ కూడా మొదటి బాల్ నుంచే ఫుల్ ఇంటెంట్?తో ఆడుతున్నాడు. జట్టు గెలుపు తప్ప ఇంకొకటి ఏదీ వద్దనే రోహిత్ ఆలోచన టీమ్ ఆడేతీరును మార్చేసింది. ఇదే అభిప్రాయాన్ని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా వ్యక్తం చేశాడు. స్వార్థాన్ని వదిలేసి సెల్ఫ్?లెస్?నెస్?తో అతడు ఆడుతున్నాడని చెప్పాడు.రికార్డులు కాదు.. టీమ్ గెలుపే ముఖ్యమనే ఆలోచన రోహిత్?ను పూర్తిగా మార్చేసిందన్నాడు సంజయ్ మంజ్రేకర్. అతడిలో ఏ కోశాన కూడా స్వార్థం లేదన్నాడు. 'వరల్డ్ కప్?లో రోహిత్ శర్మ అద్భుతంగా ఆడుతున్నాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్?లో అతడి నాక్ అదిరిపోయింది. ఆ మ్యాచ్?లో హిట్?మ్యాన్ బ్యాటింగ్ చూసి ఇంత ఈజీగా బిగ్ షాట్స్ ఎలా ఆడుతున్నాడని ఆడియెన్స్, ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. అయితే అతడి సెల్ఫ్?లెస్?నెస్ వల్లే ఇలాంటివి సాధ్యం అవుతున్నాయి. స్వార్థం లేకుండా టీమ్? విజయం కోసం ఆడటం రోహిత్?లో ఉన్న ప్రత్యేకత. ఫిఫ్టీలు, హండ్రెడ్?ల గురించి అతడు టెన్షన్ పడడు. రికార్డులను అస్సలు పట్టించుకోడు' అని మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు. మరి.. స్వార్థం లేకుండా ఆడటమే రోహిత్ సక్సెస్?కు కారణమనే వ్యాఖ్యలపై మీ అభిప్రాయాలను కామెంట్ చేయండి.

# ఆ టీమిండియా పేసర్ నాకంటే గొప్ప బౌలర్: కపిల్ దేవ్

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసల జల్లు కురిపించాడు. బుమ్రా తన కంటే ఎంతో ఉత్తమమైన బౌలర్ అని కపిల్ దేవ్ కొనియాడాడు.టీ20 ప్రపంచకప్ 2024లో జస్ప్రీత్ బుమ్రా అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్న విషయం తెలిసిందే.సంచలన బౌలింగ్‌తో టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. వరుస విజయాలతో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. గయానా వేదికగా జరిగే సెమీఫైనల్-2లో ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో ఓ ఛానెల్‌తో మాట్లాడిన కపిల్ దేవ్.. బుమ్రాతో పాటు టీమిండియా ప్రదర్శనపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.టీ20 ప్రపంచకప్ 2024లో బుమ్రా ప్రదర్శనను చూస్తుంటే తనకు ముచ్చటేస్తుందని కపిల్ దేవ్ అన్నాడు. వైవిధ్యమైన బంతులతో బ్యాటర్లపై బుమ్రా పూర్తి ఆధిపత్యం చెలాయిస్తున్నాడని అభినందించాడు.'జస్ప్రీత్ బుమ్రా నాకంటే వెయ్యి రెట్లు అద్భుతమైన బౌలర్. ఈతరం క్రికెటర్లలో చాలా మంది మంచి నైపుణ్యం కలిగిన వారే. ప్రస్తుత టీమిండియాలో చాలా మంది నాణ్యమైన క్రికెట్ ఆడటంతో పాటు ఫిట్‌నెస్ విషయంలో చాలా ముందున్నారు. జట్టు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇలాగే కొనసాగితే గొప్ప క్రికెటర్లుగా కావడం పెద్ద కష్టమేం కాదు.'అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు.టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలను పోల్చలేమని కపిల్ దేవ్ అభిప్రాయపడ్డాడు. ఫిట్‌నెస్ పరంగా కోహ్లీ అంత బలంగా లేకపోయినా.. ప్రత్యర్థి బౌలర్లను రోహిత్ అలవోకగా ఆడుతున్నాడని కపిల్ దేవ్ కితాబిచ్చాడు.'కోహ్లీ ఫిట్‌నెస్ ఫ్రీక్. జిమ్‌లో వర్కౌట్లు చేయడానికి చాలా ఇష్టపడుతాడు.

# భారత్ చేతుల్లో ఇంగ్లండ్ ఓడేలా కుట్ర పన్నారు.. మాజీ క్రికెటర్ ఆరోపణలు!

భారత్-ఇంగ్లండ్మధ్య మరికొన్ని నిమిషాల్లో నాకౌట్ ఫైట్ మొదలవనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన టీమ్ ఫైనల్ చేరుతుంది. అందుకే దీనిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.డిఫెండింగ్ ఛాంపియన్ అయిన బట్లర్ సేన ఫైనల్ చేరి మరోమారు కప్పు ఎగరేసుకుపోవాలని చూస్తోంది. అటు భారత్ ఇంగ్లండ్?ను ఆపి.. టైటిల్ దిశగా మరో అడుగు ముందుకు వేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ రెండు టీమ్స్ మధ్య విరోధం కూడా ఉంది. గత టీ20 ప్రపంచ కప్ సెమీస్?లో టీమిండియాను ఇంగ్లీష్ టీమ్ ఓడించింది. అప్పటివరకు ఎదురులేకుండా దూసుకొచ్చిన మెన్ ఇన్ బ్లూ.. నాకౌట్ ఫైట్?లో ఓడి ఇంటిదారి పట్టింది. ఆ పగను ఇప్పుడు తీర్చుకోవాలని చూస్తోంది రోహిత్ సేన.గయానా ఆతిథ్యం ఇస్తున్న నాకౌట్ ఫైట్?కు సర్వం సిద్ధమైంది. అయితే అక్కడ వర్షం మొదలవడం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. వరుణుడు శాంతించకపోతే మ్యాచ్ రద్దయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే భారత్-ఇంగ్లండ్ సెమీఫైనల్?కు రిజర్వ్ డే లేదు. ఒకవేళ మ్యాచ్ రద్దయితే రోహిత్ సేన ఫైనల్?కు చేరుకుంటుంది. సూపర్-8లో గ్రూప్ టాపర్?గా నిలిచింది కాబట్టి మన జట్టుకు అదృష్టం కలసి వస్తుంది. ఇప్పుడు ఇదే విషయంపై భగ్గుమంటున్నాడు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ డేవిడ్ లాయిడ్.



సెమీస్?లో టీమిండియా చేతుల్లో ఇంగ్లండ్ ఓడిపోయేలా కుట్ర పన్నారంటూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మీద ఆయన విమర్శలు గుప్పించాడు. నాకౌట్ ఫైట్?లో భారత్? గెలవాలనే కుట్రతో రిజర్వ్ డేను ఐసీసీ ఏర్పాటు చేయలేదని ఆరోపణలు గుప్పించాడు లాయిడ్. కోసం మెగాటోర్నీని మ్యానిప్యులేట్ చేస్తున్నారని విమర్శించాడు డేవిడ్ లాయిడ్. రెండో సెమీఫైనల్? మ్యాచ్?కు ఎందుకు రిజర్వ్ డే లేదనే విషయంపై ఐసీసీవివరణ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. మ్యాచ్ రద్దయితే భారత్ విజేతగా నిలుస్తుందని.. తద్వారా ఇంగ్లండ్?కు అన్యాయం చేసినట్లే అవుతుందన్నాడు లాయిడ్. ఈ మ్యాచ్ అనే కాదు.. భారత్ ఆడే ఇతర మ్యాచులపై కూడా ఆయన విమర్శలు చేశాడు. వరల్డ్ కప్? మ్యాచుల్ని ఇండియన్ ఆడియెన్స్ చూడాలనే ఉద్దేశంతో వాళ్లకు అనుకూలమైన టైమింగ్స్?లో నిర్వహిస్తున్నారని ఆరోపించాడీ ఇంగ్లండ్ దిగ్గజం. యాడ్స్ రెవెన్యూ, ధనార్జన కోసమే ఇలా చేస్తున్నారని సీరియస్ అయ్యాడు. భారత్ కోసమే కాదు.. అన్ని దేశాల క్రికెట్ ఫ్యాన్స్ కోసం ఆలోచించి ఇలాంటి విషయాల్లో నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు. బీసీసీఐ ఏం చెబితే అది ఐసీసీ పాటిస్తోందని, తోలుబొమ్మలా మారిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. మరి.. భారత్?ను గెలిపించేందుకు కుట్ర పన్నారంటూ లాయిడ్ చేసిన ఆరోపణలపై మీ అభిప్రాయాలను కామెంట్ చేయండి.

# నటుడిగా రామ్‌గోపాల్ వర్మ.. 'కల్కి' టీమ్‌కు థ్యాంక్స్



**ఇంటర్నెట్ డెస్క్:** దర్శకుడిగా సుదీర్ఘ ప్రస్థానమున్న రామ్‌గోపాల్ వర్మ 'కల్కి 2898 ఏడీ'తో తెరంగేట్రం చేశారు.అందులో చిన్న పాత్ర పోషించి, అలరించారు. ఈ సినిమాలో ఆయన నటించి నట్టు కొన్ని రోజుల క్రితం ప్రచారం జరిగిందే తప్ప చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో, అదంతా రూమరే అని చాలామంది సినీ అభిమానులు అనుకున్నారు. కట్‌చేస్తే, గురువారం విడుదలైన ఆ మూవీలో ఆర్జీవీని చూసిన వారంతా సర్‌ప్రైజ్ అయ్యారు. ఈ చిత్రంలో ప్రభాస్‌తో కలిసి నటించారాయన. తనకు అవకాశం ఇచ్చిన 'కల్కి' టీమ్‌కు థ్యాంక్స్ చెప్పారు. దర్శకుడు, నటులను ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టా రు."నాగ్ అశ్విన్.. మీ ఆశయం, ఊహ అద్భుతం. అమితాబ్ బచ్చన్ గతంలో కంటే 100 రెట్లు డైనమిక్‌గా కనిపించారు. ప్రభాస్ కొత్త అవతార్ అదుర్స్. నన్ను నటుడిగా పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌పై స్పందించిన పలువురు నెటిజన్లు ఆర్జీవీకి శుభాకాంక్షలు తెలిపారు.

### 'కల్కి' బృందానికి చిరంజీవి విషెస్

'కల్కి'పై మంచి రివ్యూస్ వస్తున్నాయంటూ చిత్ర బృందానికి నటుడు చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా టీమ్‌ని అభినందించారు. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్, ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలతో మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ మూవీ తెరకెక్కించడంపై దర్శకుడు నాగ్ అశ్విన్‌ను కొనియాడారు. అశ్వనీదత్‌ను తనకు ఇష్టమైన నిర్మాతగా పేర్కొంటూ ఆయన్ను, చిత్ర నిర్మాణంలో భాగమైన ఆయన కుమార్తెలు ప్రియాంక, స్వప్నలకు ప్రత్యేకంగా కంగ్రాట్స్ చెప్పారు.

# రేణు దేశాయ్.. ది ఫైటర్.. సైకో బ్యాచ్‌కు ఎప్పటికప్పుడు వాతలు



కొంతమంది సైకో బ్యాచ్ సోషల్‌మీడియాలో బరితెగించి రాతలు రాస్తున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రెటీల దాకా అందరూ వీరి బాధితులే. ముఖ్యంగా మహిళలు వీరి భారిన పడుతున్నారు.తమ తప్పు లేకపోయినా వాళ్లు నిందలు భరించాల్సి వస్తుంది. వీరి ద్వేషాన్ని, చేస్తున్న ట్రోల్స్‌ని భరించలేక రేణూ దేశాయ్ తన ట్విటర్, ఫేస్బుక్ డిలీట్ చేశానని ప్రకటించారు.విడాకుల అనంతరం నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు దూరంగా ఉంటూనే.. ఒంటరి తల్లిగా తన ఇద్దరు పిల్లల్ని పెంచి పెద్ద చేశారు రేణూ దేశాయ్. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఆమె.. తన జీవితానికి సంబంధించిన ప్రతి విషయాన్నీ పోస్టులు, ఫొటోలు, వీడియోల రూపంలో తన ఫ్యాన్స్‌తో పంచుకుంటారు. అయితే ఇటీవల సోషల్‌మీడియాలో ఎదురైన రెండు ఘటనలు..ఆమెను తీవ్రంగా ఆవేదన పరిచాయిఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవలే తన ప్రమాణ స్వీకారం ముగిశాక.. తన సతీమణి అనా లెజినొవా, పిల్లలు అకీరా నందన్, ఆద్యలతో కలిసి సరదాగా ఓ ఫొటో దిగారు. దాన్ని జనసేన పార్టీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తెగ వైరలైంది. దీనికి 'క్యూట్ ఫొటో' అంటూ కొంతమంది కామెంట్లు చేయగా, మరికొందరు నెగెటివ్‌గా స్పందించారు. ఆ ఫొటోను ఉపయోగించి రేణూ దేశాయ్‌ను అవమానపరిచేలా కొందరు మీమ్స్ రూపొందించారు. దీంతో వారిపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యక్తులు సమాజానికే అత్యంత భయంకరమంటూ.. ఇన్‌స్టాలో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. తనపై మీమ్స్, జోక్స్ పేల్చే వ్యక్తులకు కూడా కుటుంబం ఉందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. తనను ఎగతాళి చేసేలా ఉన్న ఒక పోస్టును ఇన్‌స్టాలో చూసి తన కుమార్తె విపరీతంగా ఏడ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు రేణూ దేశాయ్. తన కుమార్తె కన్నీళ్లు.. కర్మ రూపంలో మిమ్మల్ని వెంటాడతాయని గుర్తుంచుకోవాలని ట్రోలర్స్‌ను హెచ్చరించారు.పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణం చేసినప్పుడు కూడా రేణూదేశాయ్‌ని విమర్శిస్తూ కొందరు పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ నుంచి విడిపోవడం తన దురదృష్టమంటూ కామెంట్లు చేశారు. దీనికీ తనదైన రీతిలో స్పందిస్తూ.. నెటిజన్ల నోళ్లు మూయించింది రేణు. అవే స్క్రీన్‌షాట్లను ఇన్‌స్టాలో పంచుకుంటూ..తాను దురదృష్టవంతురాలిని అంటూ ఓ వ్యక్తి వ్యంగ్యంగా పోస్టు పెట్టాడని..అసలు తాను ఎలా దురదృష్టవంతురాలినో చెప్పాలన్నారు. తన అదృష్టాన్ని కేవలం ఒక వ్యక్తితో ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్నించారు. విడాకులు తీసుకున్నంత మాత్రాన స్త్రీ, పురుషులు దురదృష్టవంతులు కాదన్న విషయం సమాజం తెలుసుకుంటే చాలన్నారు రేణూ దేశాయ్.తనపై చూపిస్తున్న ద్వేషాన్ని, చేస్తున్న ట్రోల్స్‌ని చూడలేక ట్విటర్, ఫేస్బుక్ డిలీట్ చేశానన్నారు..రేణూ దేశాయ్. కానీ ఆపదలో ఉన్న చిన్నారులకు ఆహారం, మెడిసిన్స్ అందించడానికి ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగిస్తానని అందువల్ల ఆ అకౌంట్‌ను మాత్రం డిలీట్ చేయలేనని చెప్పారు.



# ప్రభాస్‌తో ఫరియా అబ్దుల్లా.. పారిస్‌లో మృణాళిని రవి

'కల్కి 2898 ఏడీ'లో తళుక్కున మెరిసి, ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసింది ఫరియా అబ్దుల్లా. గురువారం ఆ సినిమా విడుదలైన సందర్భంగా.. చిత్రీకరణకు సంబంధించిన ఫొటో పంచుకుంటూ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.ఫొటోలో ఆమెతోపాటు ప్రభాస్ కనిపించారు.మృణాళిని రవి పారిస్ వెళ్లింది. ఈఫిల్ టవర్ వద్ద ఫొటోలు దిగి, వాటిని అభిమానులతో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది.విహార యాత్రలో భాగంగా ఇండోనేషియాలోని బాలి వెళ్లింది ఐశ్వర్య మేనన్. ఇలా మరికొందరు సినీ తారలు పంచుకున్న ఫొటోలు చూసేయండి.. ఫరియా– ప్రభాస్

# కల్కిపై ప్రశంసల జల్లు.. నారా లోకేష్, రాజమౌళి సహా పలువురు సెలబ్రిటీల రియాక్షన్



ఎన్నో అంచనాల నడుమ విడుదలైన కల్కి 2898 ఏడీ సినిమా అంచనాలకు అనుగుణంగా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచి మంచి టాక్‌తో దూసుకుపోతోంది.విడుదలైన అన్ని చోట్ల రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోంది. నాగ అశ్విన్ అద్భుత విజన్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్ నటన అద్భుతంగా ఉందంటూ సినిమా చూసిన వాళ్లు చెబుతున్నారు.సామాన్య ప్రేక్షకులతో పాటు సెలబ్రిటీలు సైతం కల్కి సినిమాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. సినిమాకు వస్తోన్న అద్భుతమైన రివ్యూలు వినడం చాలా సంతోషంగా ఉందన్న లోకేష్.. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలకు అభినందనలు తెలియజేశారు. తెలుగు సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేశారని లోకేష్ రాసుకొచ్చారు.


# ప్రభాస్ 1000 రెబల్ స్టార్లతో సమానం: శ్యామలా దేవి కామెంట్స్

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రభాస్‌పై ఆయన పెద్దమ్మ (కృష్ణంరాజు భార్య) శ్యామలా దేవి ప్రశంసలు కురిపించారు. 1000 రెబల్ స్టార్లని కలిపితే ఒక ప్రభాస్ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.గురువారం విడుదలైన 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో ఆమె వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈ సినిమాని ఆదరించిన పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, ఇతర హీరోల ఫ్యాన్స్, మా కుటుంబ అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రంలోని ఫైట్లు మరో స్థాయిలో ఉన్నాయి. వాటి గురించి చెప్పేందుకు మాటల్లేవ్" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఐమ్యాక్స్ వద్ద ప్రదర్శనకు ఉంచిన 'బుజ్జి' (సినిమా కోసం ప్రత్యేకంగా రూపొందించారు) వాహనం డ్రైవింగ్ సీటులో కూర్చొని, ప్రేక్షకులకు అభివాదం చేశారు. సంబంధిత విజువల్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



# మళ్లీ సినిమాల మీద ఫోకస్ చేస్తున్న కంగనా..





ఎన్నికల హడావిడి ముగియటంతో మళ్లీ ల మీద ఫోకస్ చేశారు కంగనా రనౌత్. తను స్వయంగా డైరెక్ట్ చేసిన కాంట్రవర్షియల్ మూవీ ఎమర్జెన్సీ రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు.అంతేకాదు ఆ తరువాత చేయబోయే ల విషయంలోనూ క్లారిటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. బాలీవుడ్ కాంట్రవర్షియల్ బ్యూటీ కంగనా రనౌత్ మళ్లీ ఫిలిం సర్కిల్స్‌లో ట్రెండ్ అవుతున్నారు. నిన్న మొన్నటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్న ఈ బ్యూటీ, తిరిగి ఫోకస్‌ను ల మీదకు షిఫ్ట్ చేశారు.ఎన్నికల హడావిడి ముగియటంతో మళ్లీ ల మీద ఫోకస్ చేశారు కంగనా రనౌత్. తను స్వయంగా డైరెక్ట్ చేసిన కాంట్రవర్షియల్ మూవీ ఎమర్జెన్సీ రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు. అంతేకాదు ఆ తరువాత చేయబోయే ల విషయంలోనూ క్లారిటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు.బాలీవుడ్ కాంట్రవర్షియల్ బ్యూటీ కంగనా రనౌత్ మళ్లీ ఫిలిం సర్కిల్స్‌లో ట్రెండ్ అవుతున్నారు. నిన్న మొన్నటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్న ఈ బ్యూటీ, తిరిగి ఫోకస్‌ను ల మీదకు షిఫ్ట్ చేశారు.ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఎమర్జెన్సీ ను సెప్టెంబర్ 6న రిలీజ్ చేస్తున్నట్టుగా వెల్లడించారు. యాక్చువల్‌గా ఎమర్జెన్సీ ఎన్నికలకు ముందే రిలీజ్ కావల్సి ఉంది. ఆ ప్లాన్‌తోనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేశారు.కానీ ఎందుకు మనసు మార్చుకున్నారో తెలియదు గానీ రిలీజ్ వాయిదా వేశారు. ఇప్పుడు ఎంపీగా గెలిచిన తరువాత ఎమర్జెన్సీని ఆడియన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు.ఈ తో పాటు ఆల్రెడీ ఎనౌన్స్ అయిన మిగతా ప్రాజెక్ట్స్ మీద కూడా ఫోకస్ చేస్తున్నారు క్వీన్. సీత ది ఇన్‌కార్నేషన్ పేరుతో మైథలాజికల్ మూవీని ఎనౌన్స్ చేశారు కంగనా.దీంతో పాటు తన ఇమేజ్‌ను మార్చేసిన క్వీన్ కు సీక్వెల్ కూడా ఉంటుందన్న హింట్ ఇచ్చారు. ఈ రెండు లకు సంబంధించి అప్‌డేట్స్ కూడా త్వరలో రివీల్ చేసేందుకు రెడీ అవుతున్నారు.